తాగునీటి సమస్యను పరిష్కరించాలి

డోర్నకల్, జనవరి 14 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని యాదవ్‌నగర్, న్యూ నెహ్రూ స్ట్రీట్, సాయినగర్, ఇందిరానగర్‌లో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దాసరి మల్లేశం అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పట్టణ కమిటీ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు రోజులుగా పట్టణంలో తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవచూపి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండీ నవాబ్, అశోక్‌కుమార్, జేవీఆర్, రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

డోర్నకల్, జనవరి 14: 4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని డోర్నకల్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఎస్సై సంతోశ్‌రావు కథనం ప్రకారం..ఖమ్మం రూరల్, మంగళిగూడెం గ్రామానికి చెందిన సాదిన కృష్ణయ్య ఆటోలో 4 క్వింటాళ్ల పీడీఎస్ బీయ్యాన్ని తరలిస్తుండగా తోడేళ్లగూడెం మసీద్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఆటోసీజ్ చేసి కృష్ణయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దత్త భక్తుల వైద్య శిబిరం

కేసముద్రం, జనవరి 14: దత్తపీఠ ఉత్తరాధిపతి దత్త విజయానందతీర్థ స్వామీజీ జన్మదినం సందర్భంగా దత్త భక్తుల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని సబ్‌స్టేషన్ తండాలో ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ చంద్రశేఖర్ తండాలోని 150 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఎస్సై వంశీధర్, సర్పంచ్ వెంకన్న, దత్త భక్తులు ఉప్పల ఏకాంతం, కొప్పుల శంకర్, వంశీ, విజయ్‌కుమార్, శ్రీను, వీరన్న, సోమేశ్వర్, వెంకటేశ్, గణేశ్, విశ్వేశ్వర్, భాస్కర్, సురేందర్, ప్రభాకర్, సుమన్, సుమలత పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కేసముద్రం, జనవరి14 : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న హంగర్ రిలీఫ్‌లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని గాంధీసెంటర్‌లో అన్నదానం చేశారు. రాపోలు శ్రీనివాస్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్‌కుమార్, డా.చంద్రశేఖర్, ఎర్నం శ్రీరాములు, చింత కరుణాకర్, మడిపెద్ది వెంకటేశ్ పాల్గొన్నారు.

కేసముద్రం: కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

నర్సింహులపేట: లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



గార్ల: సీతంపేట రామాలయంలో గోదారంగనాథ స్వామి కల్యాణం తంతు జరిపిస్తున్న అర్చకుడు యాదగిరి స్వామి

కనుల పండువగా గోదాదేవి కల్యాణం

తొర్రూరు, జనవరి 14: తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో భోగి పండుగను పురస్కరించుకుని గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గోదారంగనాథ ఉత్సవమూర్తులను అలంకరించి, కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు దొంగరి రేవతిశంకర్, నర్సూటి గజానంద్, పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు పెదగాని సోమయ్య, జలకం శ్రీనివాస్, కొమ

తొర్రూరు: గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గూడూరు: శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో గోదా కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

రయ్య, జయపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మల్లేశంగౌడ్, అశోక్‌రెడ్డి, కిషన్‌యాదవ్ పాల్గొన్నారు.

కేసముద్రం : మండలంలోని అమినాపురం గ్రామంలో ఉన్న శ్రీ భూనీల సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం గోదాదేవి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. కొన్ని రోజుల నుంచి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చివరి రోజు కల్యాణం జరిపించారు. పూజల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎస్సై వంశీధర్, వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్‌రెడ్డి, కొయ్యగూరి యాకూబ్‌రెడ్డి, చీకటి వెంకట్రామనర్సయ్య, ఓలం రాజేశ్వర్‌రావు, వద్దిరాజు దేవేందర్, బచ్చు పరమేశ్వర్, భట్టు శ్రీనివాస్, పొదిల నరసింహారెడ్డి, పోకల శ్రీనివాస్, వసంతరావు, మురళి, కృష్ణమూర్తి, ఓలం చంద్రుడు, నాగరాజు, వెంకటేశ్వర్లు, పోలెపాక నాగరాజు, పరంకుశం శ్రీహరి, వీరేశ్, శ్రీరాం సంతోష్ పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: డోర్నకల్ పట్టణంలో బ్యాంక్ స్ట్రీట్‌లో పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం గోదా రంగనాయకుల కల్యాణం కనుల పండువగా జరిగింది. వేద మంత్రోచ్చారణల నడుమ అర్చకులు స్వామివారి కల్యాణం జరిపించారు. ఆలయ ఈవో లక్ష్మణ్ పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు : భోగి పండుగ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో గోదా రంగనాథస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఉదయం 4 గంటలకు మూల విరాట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలకు పూజారి వేణుగోపాలచార్యులు తన సహాయకులతో కలిసి కల్యాణం జరిపించారు.

గార్లలో..

గార్ల, : సీతంపేట గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా గోదారంగనాథస్వామి కల్యాణాన్ని ఆలయ అర్చకులు యాదగిరి స్వామి కనుల పండవగా జరిపించారు. సర్పంచ్ బానోత్ లావణ్య, శ్రీనివాస్, కురుకుంట్ల కిశోర్,సుజాత, బాల్‌సింగ్, సిరి దంపతులు పీఠలపై కూరొని కల్యాణతంతు నిర్వహించారు.

నర్సింహులపేట: భోగి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గోదాదేవి రంగనాథుస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సేవా సమితి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కుమారాచార్యులు, నవీన్‌కుమార్ కల్యాణ తంతును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు నూకల గౌతమ్‌రెడ్డి, సేవా సమితి సభ్యులు యాకూబ్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, శేషుకుమార్, వీరూనాయక్, వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవి, శ్రీనివాస్, రజనీకాంత్, దీక్షిత్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

కురవి ఆలయానికి పోటెత్తిన భక్తులు

కురవి, జనవరి 14: కురవి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి భోగి పండుగ సందర్భంగా ఆదివారం భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి.

కాలేజీలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంబురాలు

సిరి సంపదలు తీసుకొచ్చేది సంక్రాంతి

మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం

మహబూబాబాద్, జనవరి 14: చలితో మూడు నెలల పాటు ఇబ్బందులు ఎదుర్కొనే జనులందరికీ రవి కిరణాన్ని తీసుకొచ్చేదే భోగి పండుగ అని మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం అన్నారు. ఆదివారం తెల్లవారుజామున జిల్లా కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాలలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేంద్రం మాట్లాడుతూ.. ఉత్తరాయణ పుణ్యకాలాన్ని తీసుకొచ్చేది మకర సంక్రాంతి అన్నారు. భోగితో భోగభాగ్యాలు, సంక్రాంతితో సిరి సంపదలు కలుగుతాయని, కనుమ కనువిందుగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, మా అసోసియేషన్ సభ్యులు ఇనుగుర్తి సుధాకర్, మందుల రఘు, రమణ, మాచర్ల ఉప్పలయ్య, కల్లెం వీరారెడ్డి, రవి, వెంకటేశ్వర్లు, నల్లు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

మహబూబాబాద్ రూరల్, జనవరి 14 : క్రీడలు యువతకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య అన్నారు. ఆదివారం పట్టణ శివారులోని జమాండ్లపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. అంబాల శివ, ప్రవీణ్, సందీప్, నరేశ్, ఉపేందర్, సతీశ్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

డోర్నకల్: యువత క్రీడల్లో రాణించాలని తోడేళ్లగూడెం ఎంపీటీసీ యలమద్ది సత్యవతి అన్నారు. గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్, వాలీబాల్ పోటీలను వార్డు సభ్యులతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చెన్నబోయిన కృష్ణయ్య, రమ్య, రాజు, వందనపు వెంకట్ బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నెల్లికుదురు: మండల కేంద్రానికి చెందిన కాకతీయ ఫ్రెండ్స్ అసోసియేషన్ 17వ వార్షికోత్సవాన్ని స్థానిక అమూల్య గార్డెన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అసోసియోషన్ అధ్యక్షుడు మద్ది లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి వేముల ఉపేందర్ మాట్లాడుతూ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మండల స్థాయిలో క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, మహిళలకు ముగ్గులు పురుషులకు తాగు గుంజుడు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, 2023-24 సంవత్సరం ఆర్థిక నివేదికను సమర్పించగా 74 మంది సభ్యులు చప్పట్లతో ఆమోదించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. దాతలు కురపాటి క్రాంతి, సంతోశ్ రెడ్డి, నాగరాజుతో పాటు కమిటీకి చెందిన సభ్యుల్లో పదోన్నతులు పొందిన ప్రభుత్వ ఉద్యోగులు చంద్రప్రకాశ్, ప్రసాద్, ఉపేందర్‌ను సన్మానించారు. అసోసియోషన్ కోశాధికారి చంద్రప్రకాశ్, కమిటీ సలహాదారులు ఆదిరెడ్డి, గంగాధర్, వెంకన్న, నాగరాజు, క్రాంతిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

గూడూరు: క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఎల్ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ ఎండీ లింగాల సుధీర్ అన్నారు. ఆదివారం మధనాపురంలో రెండు రోజులుగా లింగాల పద్మ వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, క్యారం, చెస్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. సంస్థ మేనేజర్ ఎక్కటి వాసుదేవరెడ్డి, బొక్కల ఆరోగ్యం, యాదవరెడ్డి, వాల్య, మోహన్, మాలతి, బాలాజీ, శ్రీను, వెంకన్న, అజయ్, కరుణాకర్, కృష్ణ, మహేందర్, నరేశ్, విష్ణు, సాయి, వెంకటేశ్, స్వామి, రాజు పాల్గొన్నారు.

డోర్నకల్: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సత్యవతి

చికిత్స పొందుతూ మహిళ మృతి

సుక్కమ్మ (ఫైల్)

నర్సింహులపేట, జనవరి14 : గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర గాయాలైన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని రామన్నగూడెంలో ఆదివారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన జోగి సుక్కమ్మ (70) ఈ నెల11న ఇంట్లోని గ్యాస్ సిలిండర్ పేలడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఓ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతికి గ్యాస్ ఏజెన్సీ బాధ్యత వహించాలని, గ్యాస్ లీక్ అవుతుందని ఫోన్ చేసినా కూడా స్పందించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బహుమతుల ప్రదానం

గార్ల, జనవరి 14: సంక్రాంతి పండుగ సందర్భంగా రాంపురం గ్రామంలో కామ్రేడ్ ఎల్లంకి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఆదివారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్సై జీనత్‌కుమార్ బహుమతులను ప్రదానం చేశారు. వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి విజయ సారథి, జంపాల వెంకన్న, నర్సింహారావు, పద్మ పాల్గొన్నారు.

మల్లన్నకు ప్రత్యేక పూజలు

గూడూరు, జనవరి14 : మండలంలోని మచ్చర్ల గ్రామంలో తూర్పున ఉన్న కొండ ప్రాంతంలో వెలిసిన మల్లికార్జున స్వామి జాతర శనివారం ప్రారంభమైంది. ఆదివారం భక్తులు ఆలయంలో మహాగణపతి పూజ , రుద్రాభిషేకం, హోమం జరిపించారు. సోమవారం స్వామివారి కల్యా ణం, పట్నాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రాములోరి అంక్షితల పంపిణీ

దంతాలపల్లి, జనవరి 14 : రాములోరి అంక్షితల పంపిణీ కార్యక్రమం మండలంలో సందడిగా సాగుతున్నది. ఆదివారం మండలంలోని పెద్దముప్పారం, దోనకొండ గ్రామాల్లో రామ భక్తులు ఇంటింటికీ తిరిగి అంక్షితలను పంపణీ చేశారు. తొలుత ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు చేశారు. దోనకొండ సర్పంచ్ ఉప్పలయ్య, ధర్మరాపు వెంకన్న, లింగన్న పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర : అయోధ్య నుంచి వచ్చి రాములవారి అక్షింతలు, చిత్రపటాలను ఆదివారం గంట్లకుంట హనుమాన్ భక్తమండలి సభ్యులు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయోధ్య రామమందిర ట్రస్టు సహకారంతో వచ్చిన అక్షింతలు, చిత్రపటాలను ప్రతి ఇంటికి చేరవేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త మండలి సభ్యులు అశోక్, సోమన్న, జంపన్న, రమేశ్, వెంకన్న, దేవేందర్, శ్రీకాంత్, ఉమేశ్, హరిబాబు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ముందుండాలి

తొర్రూరు, జనవరి 14: గొల్ల కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా వెటర్నరీ సహాయ సంచాలకుడు (ఏడీ) భూసాని వెంకన్నయాదవ్ అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సంఘం జిల్లా నాయకులు బొమ్మనబోయిన వెంకన్నయాదవ్ అధ్యక్షతన జిల్లా గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకన్నయాదవ్ మాట్లాడుతూ.. గొల్ల కురుమలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మరింత చైతన్యవంతమై అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీడీలు కట్టి ఉన్న గొల్ల కురుమలకు వెంటనే ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్, లైన్‌మెన్ బోజాలుయాదవ్, అడ్వకేట్ బొల్లం వెంకటేశ్, జిల్లా నాయకులు మేకల కుమార్, పాషబోయిన మహేశ్, యాకన్న, మురళి, నాగరాజు, కుమార్, సోమలింగం, సూరిబాబు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ సభ్యులు

యువత క్రీడలపై దృష్టి పెట్టాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 14 : యువత చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తిని పెంచుకోవాలని రూరల్ ఎస్సై దీపికారెడ్డి అన్నారు. ఆదివారం ముత్యాలమ్మగూడెం వద్ద నామిరెడ్డి వెంకటరెడ్డి- పార్వతమ్మ జ్ఞాపకార్థం నామిరెడ్డి జాయింట్ ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోగి సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లో యువతలో ఐక్యతను పెంచుతాయన్నారు. అనంతరం ప్రతిభచూపిన క్రీడాకారులకు అభినందించారు. ప్రథమస్థానంలో నిలిచిన విజయ్ లెవన్ జట్టుకు మెమెంటోపాటు రూ.15.116 నగదు, రన్నర్ టీం నరేశ్‌కు మెమెంటోపాటు రూ.8,116 ఎస్సై అందజేశారు. నగదు దాత నామిరెడ్డి సీతారాంరెడ్డి హేమేంద్రాదేవి, సింగంశెట్టి బాబురావు, నరేశ్, విజయ్, యాకన్న, అశోక్ పాల్గొన్నారు.

షీల్డ్ అందజేస్తున్న ఎస్సై దీపికారెడ్డి

మహబూబాబాద్ రూరల్: హోలీ ఏంజల్స్ ఏరియాలో భోగి మంటలు కాల్చుతున్న మహిళలు, తొర్రూరులోని బీరప్పనగర్‌లో..

ఘనంగా భోగి పండుగ

తొర్రూరు / మహబూబాబాద్ రూరల్/ నెల్లికుదురు/ దంతాలపల్లి, జనవరి 14: జిల్లావ్యాప్తంగా ఆదివారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే నిద్రలేచి భోగి మంటలు వేసి, పాత వస్తువులు, పనికి రాని సామగ్రిని అగ్ని దేవుడికి సమర్పించారు. పిల్లలకు భోగి పండ్లతో స్నానాలు చేయించారు. మహిళలు, యువతులు తెల్లవారుజామునే ఇంటి ముంగిళ్లను ముగ్గులతో అలంకరించారు. యువత, చిన్నారులు రోజంతా పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు. తొర్రూరు పట్టణంలోని వివిధ వార్డుల్లో మహిళలు తెల్లవారుజాము నుంచే భోగి మంటలు, ముగ్గులు వేస్తూ ఆనందంగా సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించుకున్నారు. మహబూబాబాద్ మండలం శనిగపురం, ఈదులపూసపల్లి, కంబాలపల్లి, రెడ్యాల, పర్వతగిరి గ్రామాల్లో, నెల్లికుదురు, దంతాలపల్లి మండలాల్లో భోగిపండుగను సంబురంగా జరుపుకున్నారు.

దంతాలపల్లి: భోగి మంటలు వేసుకుంటున్న యువకులు

నెల్లికుదురు : మేచరాజుపల్లిలో భోగిమంటలు..

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

ప్రజలకు అండగా ఉంటా: మాజీ మంత్రి

పెద్దవంగర, జనవరి14 : ఆపదలో ఉన్న ప్రజలకు అన్ని విధాలాఅండగా ఉంటానని, ఎవరూ అధైర్యపడొద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని కొరిపెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొచ్చుల సుధీర్‌కుమార్ తండ్రి చంద్రయ్య మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. కొరిపెల్లి, చిన్నవంగర గ్రామాలకు చెందిన మట్టిపల్లి నందు, పాకనాటి సుధాకర్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు సుధీర్‌కుమార్, సోమారెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, వెంకన్న, శేఖర్, వెంకట్రామయ్య, ముజీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు మెమెంటోను అందజేస్తున్న క్లబ్ బాధ్యులు

వాసవీక్లబ్ కపుల్స్ ముగ్గుల పోటీ

మహబూబాబాద్, జనవరి 14 : జిల్లా కేంద్రంలో వాసవీ క్లబ్ కపుల్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో క్లబ్ బాధ్యులు ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలు పమ్మి గౌతమి, తుమ్మలపల్లి సహస్ర, భవిరిశెట్టి పూర్ణాంబిక, దాసానియా, గీతిక జాజూరియా, అరుణ, పద్మ, కుడికాల శ్రీలత, పుల్లూరి సంధ్య, అంతటి శిల్ప, సింధూజ, లావణ్యకు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షుడు ఈగ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ బొల్లం శ్రీనివాస్‌రావు, ఇమ్మడి కృష్ణమూర్తి, మాలే శ్రవణ్ కుమార్, వల్లాల రమేశ్, ప్రధాన కార్యదర్శి జంగాల సదాశివుడు, కోశాధికారి మాలే నవీన్, రవికుమార్ పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు

ఇనుగుర్తి, జనవరి14 : పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కొందరు పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.25,800నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

కేసముద్రం, జనవరి 14: రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మార్తినేని పాపారావు అన్నారు. భోగి పండుగ సందర్భంగా మండలంలోని కల్వల గ్రామానికి చెందిన ఆర్గానిక్ రైతు గంట దామోదర్‌రెడ్డిని ఆదివారం కల్వలలో సన్మానించారు. సీపీఎం నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, నీరుటి జలేందర్, తాడబోయిన శ్రీశైలం, ఎండీ పాషా, సుంకరి వెంకన్న, డీ యాదగిరి, ఒంటెల వెంకన్న, కే నారాయణ, కే శ్రీనివాస్, దశరథం పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సమ్మయ్యగౌడ్

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కేసముద్రం, జనవరి 14: సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని లక్ష్మీసాయి గార్డెన్‌లో ఆదివారం క్రైస్తవ మతస్తుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు జిలువేరు సమ్మయ్యగౌడ్, పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి, అప్పాల పేతురు, జోసెఫ్ సురేశ్, ప్రభు జీవన్, ఇశ్రాయేల్, మహేందర్, సారంగపాణి, సుధాకర్, ఈశ్వర్, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ అందించాలని ఆందోళన

కేసముద్రం, జనవరి 14: సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందించిన స్పోర్ట్స్ కిట్‌ను జీపీ అధికారులు ఇవ్వడం లేదని ఆదివారం మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కొందరు యువకులు ఆందోళన చేపట్టారు. అనంతరం ఎస్సైకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ కిట్లు అందించే పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన స్పోర్ట్స్ కిట్‌ను క్రీడాకారులకు అందించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఎస్సై హామీ ఇచ్చారని క్రీడాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ అనిల్, గుగులోత్ చందూలాల్, బానోత్ సురేశ్, భూక్యా రాజు, సతీశ్, గణేశ్, నరేశ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, గాలివారిగూడెం గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, తండ్రి: సోమిరెడ్డి, నివాసం: గ్రామము: గాలివారిగూడెం, మండలం మరిపెడ, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 4084/2019, తేది: 16-04-2019, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం